



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 24 ఫిబ్రవరి 2026


## సాగునీటి కాలువలు...
# కుంటలు కబ్జా ?

**అధికారుల నిర్లక్ష్యంతో నీటి వనరులు ప్రమాదంలో**

**వెంచర్ల కోసం కాలువలు పూడ్చివేత వర్షపు నీటినీ దారి మాయం**



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలం పరిధిలో వేగంగా విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ వెంచర్ల కారణంగా సాగునీటి కాలువలు, కుంటలు, సహజ నీటి మార్గాలు ఆక్రమణకు గురవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మునిదేవునిపల్లి, మన్సాన్పల్లి శివారుల్లో గుట్టల పక్కన ఉన్న భూములను వెంచర్లుగా మారుస్తూ సహజ వర్షపు నీటి ప్రవాహ మార్గాలను మూసివేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కాలువలపై రోడ్లు లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వ ఇరిగేషన్ కాలువలను పూడ్చివేసి వాటిపైనే రోడ్లు వేసి ప్లాట్లుగా విభజిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఫలితంగా వర్షాకాలంలో నీరు బయటకు వెళ్లే మార్గం లేక లోతట్టు ప్రాంతాల్లో నిల్వవుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోంది. పంట పొలాలు కూడా

మిగతా 2 లో..

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై
# ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారుమున్సిపల్ ఎన్నికల కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం సోమవారం నుండి

మిగతా 2 లో..

# ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలి



8 లో..

# రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమే కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దు



# జోగిపేట వాసికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ అందజేసిన మంత్రి

**అందోల్ మేజర్ న్యూస్ :**



2 లో..

## ప్రజలకు చేరువగా.....
# ప్రజావాణి కార్యక్రమం

**ప్రజావాణి బలోపేతం కోసం నోడల్ అధికారిని నియమిస్తాం.. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మిగతా 2 లో..

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి./ రామయంపేట, మేజర్ న్యూస్**

..ప్రజల దూర భారాన్ని, ప్రజల సమయాన్ని తగ్గించడం కోసమే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం నిజాంపేట్ మండలంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మండల కేంద్రాల్లో ప్రజావాణిని మరింత బలోపేతం చేస్తామని, ప్రజలదూర భారాన్ని, ప్రయాణ బత్యాల్ని,

## మెడికల్ ఆఫీసర్ బాపిరెడ్డి పై
# సస్పెన్షన్ వేటు

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**




2 లో..

## సాగునీటి కాలువలు...
# కుంటలు కబ్జా?

(మొదటి పేజీ తరువాయి..)

ముంపు ముప్పును ఎదుర్కొంటున్నాయి.

**కుంటల మధ్యలోనే నిర్మాణాలు ప్రహరీ గోడల వివాదం**

మల్లేపల్లి శివారులో కుంటలను ఆక్రమించి రోడ్లు, భవనాలు నిర్మిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే మాచేపల్లి ప్రాంతంలో ఓ ప్రైవేటు వ్యక్తి కుంట మధ్యలోనే ప్రహరీ గోడ నిర్మించాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ చర్యలతో భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు.

ఫిర్యాదులు, కథనాలు స్పందన మాత్రం శూన్యం గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు పలుమార్లు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, పత్రికల్లో కథనాలు వెలువడినప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం లోపమే ఇందుకు కారణమని స్థానికులు అంటున్నారు

**ఉన్నతాధికారుల ప్రత్యేక తనిఖీలు అవసరం**

మండల వ్యాప్తంగా ఆక్రమణకు గురైన కాలువలు, కుంటలు, నీటి మార్గాలపై ఉన్నతాధికారులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి సమగ్ర తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను తొలగించి, నీటి వనరులను సంరక్షించకపోతే భవిష్యత్తులో తీవ్ర నీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## ప్రజలకు చేరువగా.....
# ప్రజావాణి కార్యక్రమం





(మొదటి పేజీ తరువాయి..)

సమయాభావాన్ని తగ్గించడం కోసమే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల ప్రజావాణి బలోపేతానికి నోడల్ అధికారి నీ నియమిస్తాం అన్నారు. నిజాంపేట ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై...దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరించి, పరిష్కారం కాని వాటిని రాతపూర్వకంగా ఫిర్యాదుదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారుభూ సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కోర్టు పరిధిలో, పోలీసు పరిధిలో ఉన్న వాటిని సంబంధిత శాఖలకు పంపించాలన్నారు.వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ చేసి, వారం రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు.ప్రజలు జిల్లా కార్యాలయాల చుట్టూ తీరవలసిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే వారి సమస్యలకు పరిష్కారం దొరికేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. నేటి నిజాంపేట్ ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య అధికంగా ఉన్నందువల్ల వాటిని పరిష్కరిస్తామని పరిష్కరించని వాటిని రాతపూర్వక సమాధానం అందిస్తారని పేర్కొన్నారు.ప్రతి సోమవారం మండల స్థాయిలో ఉన్న అధికారులందరూ అది తూచా తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో హాజర అవ్వాలని ఆదేశించారు.అనంతర తహసిల్దార్ కార్యాలయానికి స్థల పరిశీలన చేశారు. స్థలం లో తహసిల్దార్ కార్యాలయం అని బోర్డు ఏర్పాటు చేయాలని, స్థలాన్ని ఆక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో రాజా రెడ్డి మండల స్థాయి అధికారులు, రెవిన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి..)

యథావిధిగా పునఃప్రారంభమై, జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో నిర్వహించబడింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి, డిప్యూటీ కలెక్టర్ ఉమా హారతి, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, ఆర్డీఓలు రాజేందర్, దేవుజ తదితరులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.ప్రజావాణిలో మొత్తం 38 వినతులు అందగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా, ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ ప్రజావాణిలో విద్య, వైద్య, రెవెన్యూ, మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమం , గృహ నిర్మాణ, డీఆర్‌డీఓ, డీటీఓ, నీటిపారుదల, సర్వే & ల్యాండ్ రికార్డ్స్, బీసీ సంక్షేమం , పంచాయతీ రాజ్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట వాసికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ అందజేసిన మంత్రి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం అన్న సంకల్పాన్ని మరోసారి కార్యరూపంలో చూపిస్తూ జోగిపేట వాసికి సోమవారం ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్‌ను అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని16వ వార్డుకు చెందిన గంజి మల్లేశం దీర్ఘకాలంగా తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దింతో మున్సిపల్ ఎన్నికల సమయంలో రోగికి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ స్వయంగా గంజి మల్లేశం కుటుంబ సభ్యులకు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బైప్యాప్ మెషిన్‌ను అందజేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.ఈ సందర్భంగా మల్లేశం కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో బోరు ప్రారంభం

**అందోల్ మేజర్ న్యూస్ :**

మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో గత కొన్ని రోజులుగా తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు సోమవారం నేనావత్ మేఘారాణి సైలన్ బోరు మోటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యను తక్షణమే పరిష్కరిస్తున్నామని, రాబోయే వేసవికాలంలో నీటి సమస్య తలెత్తుద్దనే ఉద్దేశంతో ముందస్తుగా బోరు మోటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో కాలనీ బస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మెడికల్ ఆఫీసర్ బాపిరెడ్డి పై సస్పెన్షన్ వేటు

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

నారాయణ రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. బాపురెడ్డి పై సస్పెన్షన్ వేటు విధించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ధనరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాపురెడ్డి గత కొంతకాలంగా ఉద్యోగ నిర్వహణలో అలసత్వం వహిస్తున్నట్లు గుర్తించామని, జిల్లా కలెక్టర్, ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రామ్ అధికారులు పలు మార్లు సందర్శించిన సందర్భాల్లో ఆయన అందు బాటులో లేకపోవడం, ఓపీ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించకపోవడం, సమయపాలన పాటించకపోవడం, అధికారులు సందర్శనలో పలుమార్లు హెచ్చరించిన విధి నిర్వహణలో మార్పు రాకపోవడం గమనించినట్లు తెలిపారు. వాటితో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో లోపాలు ఉన్నట్లు నివేదికల్లో వెల్లడైందని, ఎంక్వైరీ అధికారులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ వినోద్ బాబ్జి, డాక్టర్ నిర్మల రెడ్డి ల నివేదికల ఆధారంగా ఆయనను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్‌ను వదిలి వెళ్లకూడదని ఉత్తర్వులో స్పష్టం చేశారు.

# ఘనంగా జరిన దిమాస్టర్‌మైండ్స్ ఈ-టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేటపట్టణంలోని ది మాస్టర్‌మైండ్స్ ఈ-టెక్నో స్కూల్ 1వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారంరోజున బసవసేవ సదన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సోమ వారం రోజున సాయంత్రం 6:00 గంటలకు ప్రారంభించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు, 26 వ వార్డు కౌన్సిలర్ అపర్ణ శివరాజ్ పాటిల్, 22 వ వార్డు కౌన్సిలర్ కొత్త గొల్ల సోమశేఖర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్కూల్ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభా ప్రదర్శనలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పిల్లల చేత భగవద్గీత శ్లోకాలు, దేశభక్తి గీతాలు, నాటికలు, విలేజ్ నకు సంబంధించిన లంబాడీ నృత్యాలు, ఫోక్ డాన్సులు వంటి కార్యక్రమాలతో విద్యార్థిని, విద్యార్థులు హోరెత్తిశీచారు. ఇట్టి కార్యక్రమంలో తల్లిద ండ్రులు, ప్రజలు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందులకు స్కూల్ డైరెక్టర్ ఎం.నవనీత, సంతోష్ గుప్త లు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియ జేశారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



మండల కేంద్రమైన న్యాల్కల్ కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు సోమవారం నాడు ఎగ్జామ్ ప్యాడ్లను ఎంఈఓ మారుతి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మారుతి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులంతా రాబోయే బోర్డు పరీక్షల్లో మంచి గ్రేడింగ్ సాధించాలని, యోగ, ధ్యానం ప్రతిరోజు చేయాలని, మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. అలాగే పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో టీవీలు, సెల్ సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, కాశప్ప, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారంలో కోతులతో భయం భయం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ కేంద్రంలో రోజురోజుకు కోతుల బెడదతో జనాలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం పెద్ద ఎత్తున కోతుల గుంపు ఇంటి పరిసర ప్రాంతాల్లో సంచరిస్తుండడంతో ఒక్కసారిగా స్థానికులు భయాందోళనకు గురయ్యారు. కోతుల సంచారంతో ఒంటరిగా బయటకి రావాలంటే జనాలు జంకుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు కోతులతో అనేక ఇక్కట్లకు గురవుతున్నారని వాపోతున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించేలా అధికారులు పాలకవర్గ సభ్యులు దృష్టి సారించాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

## శివాలయంలో సామూహిక కుంకుమార్చన పూజలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కేంద్ర శివారులోని తాబేలు గుట్టపై నూతనంగా నిర్మించిన జీవన జ్యోతిర్లింగ శివాలయంలో తొలి రోజు పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మరకత లింగం సన్నిధిలో లక్ష్మీదేవి, గౌరీదేవి తోపాటు వినాయక చిత్రపటాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శివ స్వాములు పూజలో పాల్గొన్న మహిళ భక్తులకు స్థానికులకు అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీల తొలి సర్వసభ్య సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్, ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి

### నూతన పాలకవర్గాలకు సన్మానం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం, గడ్డపోతారం మున్సిపాలిటీల తొలి సర్వసభ్య సమావేశాలకు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు పరిపాలన సాగించాలన్నారు. రాజకీయాల అతీతంగా మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడపాలన్నారు. అభివృద్ధిలో ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. అనంతరం వారు నూతన పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు సిహెచ్. తిరుపతి, వెంకటరామయ్య మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, చైర్ పర్సన్ గద్దె సుష్మ గణేష్ వైస్ చైర్మన్లు ప్రతాప్ రెడ్డి, మహేందర్ గౌడ్ కౌన్సిలర్లు ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోశాలలో గోవులకు దాన తినిపించిన మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు.

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సోమవారం నాడు సదాశివపేట శివారులోని వెంకటాపురం గ్రామ సమీపంలో శ్రీ గోపాల్ గోశాలను మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు సందర్శించారు. ఆవులకు దాన వేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు మాట్లాడుతూ గోవులకు దాన వేయడం తను అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. గోమాత మూడు కోట్ల దేవతలతో సమానమని, గోమాతకు పూజ చేసినట్లయితే మూడు కోట్ల దేవతలకు పూజ చేసినట్లేనని అన్నారు.అనంతరం గోశాల నిర్వాహకులతో గోవుల ఆరోగ్యం మరియు శుభ్రత పరిస్థితులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సద్దాం, మనీ, లాజర్, దిలీప్, నాని, నితిన్, నవీన్, హర్ష, అంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని శాస్త్రి రోడ్డులో కొత్తగా ప్రారంభమైన సోహెల్ మదీనా బ్యాంగిల్స్ స్టోర్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందును కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై స్టోర్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదర సోదరీమణులకు అత్యంత పవిత్రమైనదని, ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధి, సేవాభావం పెంపొందుతాయని పేర్కొన్నారు. అల్లా దయ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, లతీఫ్, కామెల్, కలీం పటేల్, వాజిద్, మోటు నాయక్, పైల్వాన్ రోషన్ పటేల్, కుద్దూస్, కలీం బాబా, నాగుల విజయ్ కుమార్, డాకురి అశోక్ గౌడ్, తులసి పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఇఫ్తార్ విందులో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నిర్వాహకులను అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఈఓ చేయూత

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యవసాయ శాఖ ఏఈవో సాయికిరణ్ ప్రసన్న దంపతులు వాటర్ బాటిల్లను స్వచ్ఛందంగా పంపిణీ చేశారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు నేరుగా 100 మంది విద్యార్థులకు ఉపాధ్యాయుల సమక్షంలో వాటర్ బాటిల్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు చేయూతనందించేందుకే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. దాతలైన దంపతులను హెచ్ఎం భాస్కర్ గౌడ్ అభినందించారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొగులయ్య, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రాచన్న స్వామి జాతర ఉత్సవాలు

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ రాచణ్ణ స్వామి ఆలయం




**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**
శ్రీ రాచణ్ణ స్వామి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలలో మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు జాతర ఉత్సవాలకు విచ్చేసిన ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు, ప్రజలు అన్నదాన ప్రసాదం స్వీకరించారు. ఆదివారం ధ్వజారోహణం, శిఖర పూజఅగ్నిగుండ దహనం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం స్వామి వారి పల్లకి సేవ, అగ్ని గుండ ప్రవేశ (తొక్కుట) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచణ్ణ స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం స్వామి వారి కల్యాణం, రాత్రి 7:30 గంటలకు రథోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# సీఎం కప్ లో గీతం విద్యార్థికి మూడు బంగారు పతకాలు

## పికిల్ బాల్ పోటీలలో ప్రతిభ చాటిన బీ.ఆర్క్. విద్యార్థిని ఆశ్రిత రాజు




**పటాన్ చెరు మేజర్ న్యూస్....**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని బీ.ఆర్క్. తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజు తెలంగాణ ముఖ్యమంత్రి కప్ 2025-26 పికిల్ బాల్ పోటీలలో ప్రతిభ చాటి మూడు బంగారు పతకాలను గెలుచుకుంది. సీఎం కప్ రెండో ఎడిషన్ తుది దశ పోటీలను ఫిబ్రవరి 20-21 తేదీలలో హైదరాబాదులోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో నిర్వహించారు. పికిల్ బాల్ ఉమెన్స్ సింగిల్స్, ఉమెన్స్ డబుల్స్, మిక్స్ డ్ డబుల్స్ పోటీలలో ఆశ్రిత నెగ్గి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంటును తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ జనవరి 8 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు నిర్వహిస్తోంది. ఈ ఛాంపియన్ షిప్ లో హ్యాండ్ బాల్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, బిలియర్డ్స్, ఫెన్సింగ్, లాన్ టెన్నిస్, పికిల్ బాల్ వంటి పోటీలను బహుళ-స్థాయి ఫార్మాట్ లో జరుపుతున్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రారంభమై, తరువాత మండల, పట్టణ స్థానిక సంస్థల రౌండ్లను నిర్వహించారు. చివరిగా హైదరాబాదులో రాష్ట్ర స్థాయి ఫైనల్స్ నిర్వహిస్తున్నారు. ఆశ్రిత రాజు సాధించిన అద్భుతమైన విజయానికి గీతం నాయకత్వం అభినందనలు తెలియజేసింది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు ఆమె అంకితభావం, క్రమశిక్షణ, క్రీడా నైపుణ్యాలను ప్రశంసించారు. భవిష్యత్తు పోటీలలో కూడా గొప్ప మైలు రాళ్ల కోసం కృషిచేయాలంటూ ఆమెను ప్రోత్సహించారు. గీతం కమ్యూనిటీ ఈ విజయం పట్ల అపారమైన గర్వాన్ని వ్యక్తం చేసింది. ఇటువంటి విజయాలు విద్యా నైపుణ్యంతో పాటు క్రీడా స్ఫూర్తి, జట్టు కృషి, సమగ్ర అభివృద్ధిని పెంపొందించడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తాయని పేర్కొంది.




# మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**



గడ్డపోతారం మున్సిపల్ ఖాజీపల్లిలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామివారి 18వ వార్షికోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ సి. అంజిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల మమత నవీన్, గండి స్వప్న కుమార్ యాదవ్, అర్కాల్ సంధ్య సురేష్, నాయకులు మురళి యాదవ్, సమీర్, గణేష్, వరుణ్, బాలు, మహేష్, అశోక్, మాజీ వార్డు మెంబెర్ కురుమ కృష్ణ యాదవ్, గ్రేటర్ బొల్లారం బిజెపి అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హద్నూర్ ఈస్టర్ గుట్టలో నిర్వహించే జాతరకు అందరూ ఆహ్వానితులే

**న్యాల్కల్ , సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని హద్నూర్ ఈస్టర్ గుట్ట న్యాల్కల్ క్రైస్తవ హద్నూర్ గ్రామంలో గల ఈస్టర్ గుట్ట వద్ద మార్చి 6, 7, 8 తేదీలలో నిర్వహించనున్న క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతరకు సంబంధించిన గోడ పత్రికను ఈ రోజు హద్నూర్ క్రైస్తవ సంఘ పెద్దలు మరియు యువకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ ఉజ్జీవ కూటముల్లో పాల్గొని ఆత్మీయంగా బలపడాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమం ద్వారా విశ్వాసం, ఐక్యత, ప్రేమ మరింత ఆప్యాయత అనురాగాలు, మానవ విలువలు, బలపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హద్నూర్ మెథడిస్ట్ సంఘ కాపరి (సర్కిల్ ఇంచార్జ్) రేవ్. బి, జార్జ్ అబ్రహం తో పాటు సంఘ పెద్దలు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతరలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేవుని ఆశీర్వాదాలు పొందాలని సంఘ సభ్యులు పిలుపునిచ్చారు.



# తహశీల్దార్ అశోక్ జన్మదిన వేడుకలు

## సేవలకు ప్రశంసలు శాలువాలతో సత్కారం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలం తహసిల్దార్ అశోక్ జన్మదిన వేడుకలను కార్యాలయ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. జర్నలిస్టులు కేక్ కట్ చేసి శాలువాలు, మెమొంటోలతో ఆయనను సత్కరించారు. ప్రజాప్రతినిధులు జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, తహసిల్దార్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి భూ సమస్యలను సత్వర పరిష్కారం చేస్తూ, పెండింగ్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నారని కొనియాడారు. రైతులతో, ప్రజలతో స్నేహపూర్వకంగా మమేకమై రెవెన్యూ సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

### వన్ హెల్త్ పైలెట్ ప్రాజెక్టు అమలుకు

# సంగారెడ్డి జిల్లా ఎంపిక

## వన్ హెల్త్ విధానంతో జూనోటిక్ వ్యాధులపై ముందస్తు నియంత్రణ



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోని ( ఎన్ సి డి సి ) మరియు ( యు ఎన్ డి పి ) సంయుక్తంగా వన్ హెల్త్ పైలట్ ప్రాజెక్ట్ ఫీల్డ్ అసెస్మెంట్ లో భాగంగా సోమవారం సంగారెడ్డి జిల్లాను సందర్శించాయి. ఈ సందర్భంగా ఉదయం ఎన్సిడిసి బృందం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం. వసంత్ రావు, ఎపిడెమియాలజిస్ట్, యు ఎన్ డి పి ప్రతి నిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిసి వన్ హెల్త్ పైలట్ ప్రాజెక్ట్ లక్ష్యాలు, అమలు విధానం, ఆయా శాఖల సమన్వయం పై చర్చించారు. తదనంతరం బృందం జిల్లా ప్రయోగశాల అయిన టీ హబ్ ను సందర్శించి, ప్రస్తుత పరీక్షా సదుపాయాలు, డిజిటల్ రిపోర్టింగ్ వ్యవస్థలు, వ్యాధి నిర్ధారణ సామర్థ్యాన్ని పరిశీలించారు. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి సూపరింటెండెంట్, ప్రొఫెసర్లతో సమావేశమై జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల నిర్ధారణ, నివారణ చర్యలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వెటర్నరీ & పశుసంవర్ధక శాఖ, అటవీ/వన్యప్రాణి శాఖ, వ్యవసాయ, పంచాయతీ, మున్సిపల్ ,, విపత్తు నిర్వహణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, ఆహార భద్రత తదితర శాఖల ప్రతినిధులు, ఇక్రిసాట్ ప్రతినిధులతో సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. పిమ్మట మంజీరా వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. వివిధ శాఖలలో ప్రస్తుతం అమలులో ఉన్న డిజిటల్ వ్యవస్థలను అధ్యయనం చేయడం, ఆసుపత్రులు మరియు ప్రయోగశాలల సామర్థ్యాన్ని అంచనా వేయడం, వన్ హెల్త్ ప్రాజెక్ట్ సమర్థవంతమైన అమలుకు అవసరమైన మౌలికవసతులు,సదుపాయాలు, సమన్వయ వ్యవస్థలను పరిశీలించడం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. జిల్లాలో వన్ హెల్త్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులను ముందస్తుగా గుర్తించి నియంత్రించడం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఎం. వసంతరావు డిఎంహెచ్వో , డా. అతుల్ ఆనంద్ (కన్సల్టెంట్, వన్ హెల్త్ , డా. సంజీవ్ సైని (సర్వైలెన్స్ డా. వెట్రివేల్ (కన్సల్టెంట్ ఎంటమాలజిస్ట్), డా. సయన్ రాయ్, డా. కార్డిలియా (ఎపిడెమియాలజిస్ట్), ప్రోగ్రాం ఆఫీసర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



## అంబేద్కర్ విగ్రహాన్ని తరలించడానికి ప్రయత్నిస్తే నిరాహార దీక్ష చేపడతాం

-- సుంకు వినయ్ కుమార్
-- తప్పుడు సమాచారంతో నిర్ణయం తీసుకోవద్దని ఎమ్మెల్యేకు జిఎంఆర్ కు విజ్ఞప్తి
-- అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్**

పటాన్ చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం చౌరస్తాలో ప్రతిష్టించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు విస్తరణ పేరుతో పూర్తిగా తొలగించే యత్నంపై రామచంద్రాపురం అంబేద్కర్ యువజన సంఘం తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రామచంద్రపురం పట్టణంలో సుంకు వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు స్పష్టంగా తమ అభ్యంతరాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2016లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు తమ సొంత నిధులతో ఈ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఇది మా ఆత్మగౌరవానికి ప్రతీక. ఇన్నేళ్లుగా నిలిచిన విగ్రహాన్ని ఒక్కసారిగా తొలగించడం అన్యాయమని మండిపడ్డారు. రోడ్డు విస్తరణ లో భాగంగా అవసరమైతే విగ్రహాన్ని కొద్దిగా వెనక్కి జరిపి అదే ప్రదేశంలో పునర్నిర్మించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా వారు మరో కీలక అంశాన్ని ప్రస్తావించారు. కొందరు వ్యక్తులు స్థానిక ఎమ్మెల్యేకు తప్పుడు సమాచారం అందజేశారని ఆరోపించారు. గ్రామస్తులంతా విగ్రహాన్ని తరలించేందుకు అంగీకరించారని చెప్పడం పూర్తిగా అబద్ధం. మా అనుమతి లేకుండా తీసుకునే ఏ నిర్ణయాన్నీ మేము అంగీకరించం. స్వప్రయోజనాల కోసం కొందరు ఎమ్మెల్యేను తప్పుదారి పట్టిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ప్రదేశం నుంచి విగ్రహాన్ని పూర్తిగా తొలగించి ఇక్రిసాట్ పక్కన ఉన్న రైల్వే భూమికి తరలించడం హేయమని విమర్శించారు. బీరంగూడ నుంచి రామచంద్రాపురం వచ్చే రహదారిలో ఇతర జాతీయ నాయకుల విగ్రహాలు ఉన్నప్పటికీ వాటిని కదిలించకుండా కేవలం అంబేద్కర్ విగ్రహాన్నే తొలగించేందుకు ప్రయ త్నించడం అన్యాయమని ప్రశ్నించారు. ఈ అంశంపై మంత్రి వివేక్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించినప్పటికీ, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విగ్రహాన్ని తరలించాలనే వైఖరితో ఉన్నారని ఆరోపించారు. ప్రజల అసలు అభిప్రాయం తెలుసుకునేందుకు ఓపెన్ సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతకు అవమానం జరిగితే మౌనంగా ఉండం, అవసరమైతే నిరాహార దీక్షలు, ధర్నాలు చేపడతామని విగ్రహంపై చేయి వేస్తే ఉద్యమం తప్పదు అంటూ హెచ్చరించారు. ఈ సమావేశంలో సుంకు వినయ్ కుమార్, రాజయ్య,కావలి సంజీవ్,మాజీ ఎంపీటీసీ బాల నరసింహ, గంజాయి నరసింహ, సాయికుమార్,నరసింహ, స్వామి, రాజేష్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని హస్నాబాద్ గ్రామ సర్పంచ్ తులసి హన్మంతు గత పంచాయతీ ఎన్నికల్లో గ్రామాభివృద్ధితో పాటు గ్రామంలోని ఏ ఆడపడుచు వివాహం జరిగిన 10,000/-రూపాయలు ఆడపడుచు కానుకగా అందిస్తానని హామీ ఇచ్చారు,ఇందులో భాగంగా ఆదివారం నాడు ధన్నారం సత్యమ్మ-అంబయ్య దంపతుల కుమార్తె సోనీ వివాహం జరిగింది ఈయొక్క వివాహ మహోత్సవానికి సర్పంచ్ తులసి హన్మంతు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఇచ్చిన మాట ప్రకారం మొదటి కానుకగా 10,000/-రూపాయల చెక్కును పెళ్లి కుమార్తె సోనీకి అందించారు.

## మహిళా సమైక్య భవనాలకు శంకుస్థాపన



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కోనాపూర్, మహ్మదాపూర్ గ్రామాల్లో మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కోనాపూర్ సర్పంచ్ సంగెపు మహేశ్వరి, మహ్మదాపూర్ సర్పంచ్ సంగమేశ్వర్ కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా (మహిళా సమైక్య) భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శులు రజిని, ప్రణీత్, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కోనాపూర్ గ్రామ సర్పంచ్ సంగెపు మహేశ్వరి కొమురయ్య ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేస్తూ 'బంగారు తల్లి' 'కళ్యాణ లక్ష్మి' పేర్లతో గ్రామంలో ఆడపిల్లలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం, ఇప్పటివరకు గ్రామంలో ఆడపిల్ల పుట్టిన 'బంగారు తల్లి' పేరుతో ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి ఇప్పటివరకు ఆరుగురికి రూ. 11,111 చొప్పున నగదు సహాయం చేశారు. 'కళ్యాణ లక్ష్మి' పేరుతో 16,111 రూపాయల చొప్పున వివాహ సహాయం కూడా తమ సొంత నిధులతో అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ప్రభుత్వం నుంచి వచ్చిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామస్తులు అందరి సహకారంతో అభివృద్ధి చేస్తూ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దని కృషి చేస్తామని తెలిపారు



# వరి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం

## ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ




**కొల్చారం సూర్య మేజర్ న్యూస్...**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని రంగంపేట రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) సౌజన్యంతో రైతులకు ప్రకృతి వ్యవసాయం మరియు ప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి మరియు దానిని ఎలా పెంచుకోవాలో వివరించడం జరిగింది.రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాధికారి గారు మాట్లాడుతూ సబ్సిడీలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని కావలసినవారు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ పుణ్యవతి , మండల వ్యవసాయ అధికారి శ్వేత , ఏ ఈ ఓ లు రోజా, అంబికా మరియు రైతులు పాల్గొన్నారు.

# వరిగుంతం గ్రామంలో మహిళా సమైక్య భవనం భూమి పూజ:

### ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మహిళా సమైక్య భవనం నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మంజూరు



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

ప్రజలు మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామ సర్పంచ్ పుట్లగల్ల మోహన్ ఉప సర్పంచ్ బాంచ వీరేశంలు అన్నారు. ఎన్నార్ఐ జీవిస్ నిధుల ద్వారా మహిళా సమైక్య భవనం నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మంజూరు అయినవి అని తెలిపారు. మహిళ సమాఖ్య భవన నిర్మాణం కోసం సర్పంచ్ పుట్లగల్ల మోహన్ ఉప సర్పంచ్ బాంచ వీరేశం వార్డు సభ్యులు గ్రామ పెద్దలు భూమి పూజ చేసి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ అక్కం గారి శ్రీధర్ గౌడ్, ఎండి సాజిత్ ఖాన్, సిసి చోటే మియా, మహిళ సమైక్య అధ్యక్షురాలు తిమ్మగల్ల జ్యోతి, మాజీ అధ్యక్షురాలు కమ్మరి జ్ఞానేశ్వరి, వివోఏ లు గ్రామస్తులు పాల్గొన్నారు

# చేర్యాలలో ఈదురు గాలులతో కూడిన వర్షం

**చేర్యాల/ మేజర్ న్యూస్ ...**

చేర్యాల తో పాటు పలు గ్రామాల్లో కొద్దిసేపు కురిసిన వర్షానికి రహదారులపై మంచు పొరలా కనిపించింది. గాలి, ఈదురు గాలులతో కురిసిన వర్షానికి చిరు వ్యాపారస్తులు సైతం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుమారు గంటపాటు కురిసిన ఈ వర్షంతో చేర్యాల పట్టణ రహదారులు చెరువులను తలపించాయి. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా గాంధీ సెంటర్ మరియు అంగడి బజార్ సెంటర్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్థానిక అధికారులు నీరు తొలగింపు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# చేర్యాల ఎస్సైగా అపూర్వరెడ్డి

**చేర్యాల /మేజర్ న్యూస్ ....**



చేర్యాల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సైగా అపూర్వరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్య క్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజల ఫిర్యాదులపై త్వరితగతిన స్పందిస్తూ, న్యాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ లో సంప్రదించాలన్నారు. ఇంతకు ముందు చేర్యాలలో పనిచేస్తున్న ఎస్ఐ వేముల నవీన్ గజ్వేల్ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్ళారు.


# ప్రజావాణికి స్పందన కరవు

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



పేట రైత్యువేదికలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి స్పందన కరవైంది. ఉదయం 10. 30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరైన ఒక్కరి నుంచి కూడా అర్జీలు రాలేదు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి తహసీల్దార్ ప్రభుదాస్, ఎంపీడీఓ క్రాంతికుమార్, ఎంఈఓ డి.వెంకటేశం పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూముల విలువల ఆధారంగా నష్ట పరిహారం ఇవ్వాలని తహసిల్దార్ కు వినతి.



**రామాయంపేట, మేజర్ న్యూస్**

భూముల విలువల ఆధారంగా తమకు నష్ట పరిహారం పెంచాలని భాదితులు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో వినతులు ఇచ్చారు. ఇప్పటికే ఓ బాధితులు అష్టపరిహారం విషయంలో భూముల సేకరణను అడ్డుకున్నారు. రామయంపేట - సిద్దిపేట(765 డీజీ) నూతన బైపాస్ సేకరణ లో భాగంగా 33 .16 ఎకరాల భూముల సర్వే జరిగింది.సుమారు 67 మంది భూ నిర్వాసితులకు ఇటీవల తహసిల్దార్ రజనీకుమారి నోటీసులను పంపించారు. రెవెన్యూ శాఖ సీరియస్ తీసుకొని ఎలాగైనా బైపాస్ పనులు ఆగకుండా ఎప్పటికప్పుడు సమావేశాలు జరుపుతున్నారు. ఇదిలా ఉంటే నిర్వాసితులు మాత్రం రెవెన్యూ శాఖ ఇచ్చే పరిహారం మాకు ఎంత మాత్రం సరిపోదంటూ ముందుకేస్తున్నారు. ఈ విషయమై తాసిల్కు ఫిర్యాదులు ఇవ్వటమే గాక.. మంగళవారం జిల్లా కలెక్టరేట్కు తరలివెల్లి తమ సమస్యను విన్నవిస్తామని బాధితులు మీడియా ఎదుట తెలిపారు.తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, దోమకొండ రాములు,హెచ్.పి నాగరాజు,మోత్కు అశోక్, పటేరి రాము, డిబిఆర్ శంకరయ్య ఇతర బాధితులు ఉన్నారు.

# రోడ్డు పనులు చేపట్టాలని కలెక్టర్ కు వినతి

**రామాయంపేట మేజర్ న్యూస్**

గత రెండున్నర సంవత్సరాల నుండి రోడ్డుపై కంకర పోసి వదిలేసారని రోడ్డు పనులు చేపట్టి రోడ్డుకు మోక్షాన్ని కల్పించాలని గ్రామస్తులు ప్రజావాణిలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. నిజాంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో దరఖాస్తులు అందజేసి మాట్లాడారు.. చల్మెడ కమాన్ నుండి నందగోకుల్ గ్రామం వరకు సుమారు 7 కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా కంకర పోసి వదిలేయడంతో ఇరు గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని వాపోయారు. ఈ సమస్యపై కలెక్టర్ కు దరఖాస్తును అందివ్వడం జరిగిందన్నారు. మ్యాదరి కుమార్, అందే స్వామి, పిట్ల రమేష్, అందే మహేష్ తదితరులు ఉన్నారు.



# అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రీతి కిడ్నీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

## సుచిత్రలో 50 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ నగరంలోని సుచిత్ర సర్కిల్ పరిధిలో యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలందిస్తున్న ప్రీతి కిడ్నీ హాస్పిటల్స్ తమ నాల్గవ శాఖను సుచిత్ర సర్కిల్, కొంపల్లి ప్రాంతంలో 50 పడకల అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ఆదివారం ఘనంగా ప్రారంభించింది. ఈ కొత్త కేంద్రం ద్వారా సుచిత్ర, కొంపల్లి, ఆల్వాల్, బొల్లారం తదితర ఉత్తర హైదరాబాద్ ప్రాంత ప్రజలకు కిడ్నీ, మూత్రవ్యవస్థకు సంబంధించిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా ప్రీతి కిడ్నీ హాస్పిటల్స్ డైరెక్టర్ డా. చంద్ర మోహన్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో తాజా తరం మంత్రా రోబోటిక్ సర్జరీ సిస్టమ్ 3.0, అలాగే కిడ్నీ రాళ్లు, ప్రోస్టేట్ చికిత్సలకు ఉపయోగించే 160 వాట్స్ హోల్మియం లేజర్ సాంకేతికతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రెండు అత్యాధునిక వైద్య సదుపాయాలు ఒకే కేంద్రంలో అందుబాటులో ఉండటం తెలుగు రాష్ట్రాల్లో అరుదైన విషయమని నిర్వాహకులు పేర్కొన్నారు. జీవనశైలి మార్పులు, మధుమేహం, రక్తపోటు కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని, వాటిని తొలిదశలో గుర్తిస్తే కిడ్నీ వైఫల్యాన్ని నివారించవచ్చని తెలిపారు. సమాజానికి అందుబాటు ధరల్లో అత్యాధునిక వైద్యం అందించడమే తమ లక్ష్యమని డా. చంద్ర మోహన్ స్పష్టం చేశారు. ఈ విధానాల వల్ల రోగులకు తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, త్వరితగతిన కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. రూపా పుట్టా మాట్లాడుతూ, తక్కువ నొప్పితో త్వరగా కోలుకునేలా మినిమల్లి ఇన్వేసివ్, రోబోటిక్ శస్త్రచికిత్సలపై ఆసుపత్రి ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రీతి కిడ్నీ హాస్పిటల్స్ ఇప్పటికే కేపీహెచ్‌బీ, బీహెచ్‌ఈఎల్, కొండాపూర్ కేంద్రాల్లో సేవలందిస్తుండగా, సుచిత్ర కేంద్రం ద్వారా ఉత్తర హైదరాబాద్ ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని తెలిపారు. భవిష్యత్తులో కిడ్నీ వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈటల రాజేందర్ (ఎంపీ), కేపి వివేకానంద గౌడ్, ఆర్కేపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హన్మంత్ రావు, కార్పొరేటర్ భారత్‌సింహ రెడ్డి పాల్గొన్నారు. గౌరవ అతిథిగా సీనియర్ యూరాలజిస్టు డా. ఎం.ఎ. రావూఫ్ హాజరయ్యారు. కిడ్నీ స్పెషలిస్టులు, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పెండింగ్ బకాయలకోసం సిఎంకు పెన్షనర్ల విజ్ఞప్తి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: అయ్యా సీఎం గారూ.. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యలన్నీ పరిష్కారమౌతాయనీ ఆశించాం. కానీ అందుకు భిన్నంగా విశ్రాంత జీవితంలో కూడా అవిశ్రాంత పోరాటాలే కాదూ.. కలలో కూడా ఊహించలేదూ.. పెన్షనర్లే వయోభారం కూడా లెక్క చేయ్యకుండా రోడ్లెక్కిన పరిస్థితీ.. కనీసం హెల్త్ కార్డుల్లేక చాలా మంది అనారోగ్యం పాలయ్యారు. సుమారు 66 మంది పెన్షన్ బకాయిలు చేతి కందకుండానే అర్ధాంతారంగా చనిపోయారనీ, మరి కొందరు అంపశయ్యపై కొన ఊపిరితో పోరాడుతున్నారనీ సమాచారం? డిఎ లన్నీ పెండింగ్‌లోనే?పిఆర్‌సి వేసి మూడు సంవత్సరాలు పూర్తికావసున్నా.. నూతన పిఆర్‌సి ముచ్చటే లేదూ.. కావున తక్షణమే జెడ్‌పిటిసి, ఎంపిటిసి , హైదరాబాద్ ఋన్సిపల్ ఎన్నికలషెడ్యూల్ విడుదల కాక ముందే 5 పెండింగ్ డిఎ / డిఆర్‌ఎస్‌లు ప్రకటిస్తూ.. వెంటనే నూతన పిఆర్‌సి ప్రకటించాలనీ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలనీ కోరుతూ.. 1. తక్షణమే ప్రభుత్వం అన్నీ ఆసుపత్రుల్లో హెల్త్ కార్డులపై వైద్యం అందించాలీ. 2. అభయహస్తం మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా తక్షణమే పెండింగ్ 5 డిఎ/ డిఆర్ లు 1)1-1-2024. 2)1-7-2024,3) 1-1-2025,4) 1-7-2025, 1-1-2026 నూతన వెంటనే ప్రకటించాలీ. 3. 398/-స్పెషల్ టీచర్లకూ నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలీ. 4. 2024 తర్వాత రిటైరైన పెన్షనర్లకూ పెండింగ్ బకాయిల ఏక మొత్తంగా మంజూరు చేయాలీ. 5. పెన్షనర్ల సమస్యలు తక్షణ పరిష్కారానికై పెన్షనర్ల ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పెన్షనర్లు కోరారు.

# ఆల్విన్ కాలనీ సర్కిల్ ఆఫీస్ నేమ్ బోర్డు మార్పు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ సర్కిల్ కార్యాలయంలో నేమ్‌బోర్డును "సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్"గా మార్చినట్లు ఉప కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. ప్రశాసన పరమైన మార్పుల నేపథ్యంలో నేమ్‌బోర్డు నవీకరణ చేపట్టినట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు ఈ మార్పు అమలు చేసినట్లు వెల్లడించారు.

# ప్రజా వాణిలో అడ్డగుట్ట వాసుల గోడు డ్రైనేజీ, నీటి సమస్యలపై హెచ్‌ఎండబ్ల్యుఎస్‌ఎస్‌బి వినతి




కూకట్ పల్లి మేజర్ న్యూస్, హైదర్ నగర్ డివిజన్ అడ్డగుట్ట కాలనీ లో మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అడ్డగుట్ట ప్రాంత నివాసితులు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమాన్ని ఆశ్రయించారు. వెస్టన్ హిల్స్ పరిధిలోని అడ్డగుట్ట కో-ఆప్ సొసైటీ ప్లాట్ హోల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు హాజరై పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రతినిధులు సమర్పించిన వినతిలో ముఖ్యంగా డ్రైనేజీ లైన్ల తరచూ మూసుకుపోవడం, దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్, అలాగే నీటి సరఫరా కొరత అంశాలను ప్రస్తావించారు. డ్రైనేజీ అడ్డంకుల కారణంగా కాలనీలో అస్వచ్ఛత నెలకొని, దుర్వాసన సమస్య తీవ్రతరం అవుతోందని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో తక్షణ పరిశీలన చేపట్టి అడ్డంకులను తొలగించాలని కోరారు.

అదేవిధంగా పాతబడిన డ్రైనేజీ లైన్లను మరమ్మతు చేయడంతో పాటు అవసరమైతే అప్‌గ్రేడ్ చేయాలని, ప్రమాదాలకు దారితీస్తున్న మ్యాన్‌హోల్స్‌ను సరిదిద్దాలని వినతిలో పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభా, వినియోగ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పైప్‌లైన్ పరిమాణాలను పెంచాలని కూడా సూచించారు. కాలనీలో తగినంత తాగునీటి సరఫరా లేకపోవడం వల్ల నివాసితులు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేస్తూ, నిరంతర మరియు సమృద్ధి నీటి సరఫరా కల్పించాలని కోరారు. ఈ అంశాలపై స్పందించిన హెచ్‌ఎండబ్ల్యుఎస్‌ఎస్‌బి అధికారులు సమస్యలను నమోదు చేసి, సంబంధిత విభాగాల ద్వారా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారావు వల్లభనేని మాట్లాడుతూ, ప్రజా వాణి కార్యక్రమం ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. కాలనీలో మౌలిక వసతుల మెరుగుదలకు బోర్డు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వివేకానంద నగర్‌లో పారిశుద్ధ్య తనిఖీలు

## చెత్త వేయడంపై జరిమానాలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పారిశుధ్య నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి స్పష్టం చేశారు.

వివేకానంద నగర్ ప్రధాన రహదారిపై ఉదయం పారిశుధ్య తనిఖీలు నిర్వహించి, రోడ్డుపై చెత్త వేయడంపై సంబంధిత వ్యక్తులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎఈ ఎస్ డబ్ల్యు ఎం, ఎస్‌ఆర్పి అధికారులతో కలిసి రోడ్లపై వ్యర్థాలు వేయవద్దని కఠిన హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం వివేకానంద నగర్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ పనితీరును పరిశీలించారు. స్థానిక దుకాణ యజమానులకు తమ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచాలని సూచించారు. అధికారులతో కలిసి ఉప కమిషనర్ చాముండేశ్వరి పాల్గొన్నారు.




# మల్కాజిగిరిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

## ప్రజావాణిలో.. జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్‌కు కాంగ్రెస్ నేతల వినతి



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : మల్కాజిగిరిలో గ్రంథాలయం ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయ కులు కోరారు. ఈ మేరకు సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు, జిహెచ్‌ఎంసి మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిలను కలిసి వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లా డుతూ గతంలో మల్కాజిగిరి చౌరస్తా సమీ పంలో ఉన్న పాత మున్సిపల్ ఆఫీసు ప్రాంగ ణంలో ఉన్న గ్రంథాలయాన్ని, ఇందిరా భవన్ నిర్మించే సమయంలో వేరే ప్రాంతానికి తరలిం చారని తెలిపారు. అది కూడా మూతబడి పోయిందని, దీంతో ప్రస్తుతం మల్కాజిగిరిలో లైబ్రరీ లేక, ఎంతో మంది వివిధ ఉద్యోగ పరీక్షలకి సన్నద్ధం అవుతున్న పేద విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ప్రతి జిల్లాలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, జిహెచ్‌ఎంసి వారు ఇందిరా భవన్లో ఖాళీగా ఉన్న భాగాన్ని లైబ్రరీ కోసం కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ అధ్య క్షుడు టి.వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయ కులు బికే శ్రీనివాస్, నిరంజన్, పిట్టల శ్రీనివా స్, వివిధ డివిజన్ ల అధ్యక్షులు నోరి సత్య మూర్తి, పోతుల వినోద్ యాదవ్, ప్రవీణ్, జీడి.సంపత్ గౌడ్, యూసఫ్, నాయకులుమబ్బు బాయ్, ఫరీద్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

ఈ నెల 25 నుంచే జరగబోయే ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఈ నెల 25 వ తేదీ ఉదయం 9 నుంచి మధ్యనశీ 12 గంటల వరకు జరిగే ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని, ఈ సం: ఇంటర్ మొదటి సంవత్సరం లో 6309, రెండవ సం; 6025 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా 28 కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇంటర్ బోర్డు నుంచి పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ఏలాంటి పేపర్ లీకేజీ లేకుండా, విద్యార్థులు కింద కూర్చొని పరీక్షలు రాయకుండా, మాల్ ప్రాక్టీస్కు అవకాశం లేకుండా, పరీక్ష అనంతరం పరీక్ష పేపర్లను పోలీస్ ఎస్కార్ట్ వాహనంతో జాగ్రత్తగా పోస్టల్ డిపార్ట్మెంట్ కు తరలించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాల్ టికెట్ల మీద క్యూఆర్ కోడ్ ఉపయోగించుకుని పరీక్షా కేంద్రాల అడ్రస్ ను సునాయాసంగా తెలుసుకోవచ్చు అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ప్రతి హాలులో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, గోడ గడియారం తప్పనిసరిగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, మెడికల్ కిట్లు, అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలనీ సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని తెలిపారు. టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్, ఇంటర్ విద్యాధికారి మాధవి, ఇంటర్ పరీక్షల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమే కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దు

## మాజీమంత్రి హరీష్ రావు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు స్పష్టం చేశారు. సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గెలిచిన మరియు పోటీ చేసిన కౌన్సిలర్లు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హరీష్ రావు గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని హరీష్ రావు గారు శాలువాలతో సన్మానించి అభినందించారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్ని చోట్ల స్వల్ప మెజారిటీతో ఓటమి చెందిన విషయాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గుర్తు చేస్తూ, అధికారం అడ్డం పెట్టుకొని ఎన్నో కుట్రలు చేసినప్పటికీ బిఆర్ఎస్ అభ్యర్థులు ప్రజల మద్దతుతో బలంగా నిలిచారని అన్నారు. గెలుపొందిన కౌన్సిలర్లతో పాటు పోరాడి ఓడిన అభ్యర్థులను కూడా హరీష్ రావు అభినందిస్తూ, వారి పోరాటస్ఫూర్తిని కొనియాడారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల కృషితో రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, సదాశివపేట ప్రాంతాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్లు, అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోళ్ల ఫారంతో ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం

**రేగోడ్ మేజర్ న్యూస్ :**



లింగంపల్లి శివారులో గల భాగ్యలక్ష్మి కోళ్ల ఫారం తొలగించాలని చుట్టుపక్కల ఉన్న నాలుగు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు సోమవారం కోళ్ల ఫామ్ వద్ద ధర్నాకు దిగారు. ఈ కోళ్ల ఫారం ఉండడం వల్ల ప్రజలకు చెడు వాసన వల్ల పలు రోగాల బారిన పడుతున్నారని వర్షం చినుకు పడగానే తీవ్ర దుర్వాసన వస్తుందని దీనివల్ల చుట్టుపక్కల ప్రజలు గాలి పీల్చుకుంటే చెడువాసన రావడంతో ప్రజలు అనాఆరోగ్యం పాలు అవుతున్నారని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. ధర్నాలో వివిధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు, దోసపల్లి గ్రామ సర్పంచ్ అమరసింహారెడ్డి ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బుచ్చయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మీ అంజయ్య, ఉప సర్పంచ్ ,నాయకులు ప్రవీణ్ నరసింహులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందచేత

**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్.**



మండల పరిధిలోని కాద్లూర్ గ్రామానికి చెందిన నాయికోటి కిషన్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. స్నేహితుడి మరణాన్ని ఆయన తోటి స్నేహితులను కలసివేసింది. పూర్తి వివరాలోకి వెళితే టేక్మాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 లో పదవ చదువుకున్న విద్యార్థులలో ఒకరైన కిషన్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. సమాచారం తెలుసుకున్న ఆయన తోటి స్నేహితులు కమ్మరి సిద్దయ్య, యంఎ సలీం, భవాని లింగన్న జగదీశ్, కోటి రమేష్ లు కిషన్ కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహాయంగా రూ. 30వేల రూపాయలను అందచేశారు. ఈ సందర్బంగా సలీం, సిద్దయ్య మాట్లాడుతూ.. కిషన్ మరణం తమనేంతో కలచివేసిందని అన్నారు. కిషన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటూన్నట్లు వారు తెలిపారు.

# ట్యాంకర్ ను ఢీకొట్టిన కంటైనర్

**అందోల్ మేజర్ న్యూస్ :**

శివంపేట శివారులోని 161 జాతీయ రహదారిపై సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది . రోడ్డు మధ్యలో మొక్కలకు నీళ్లు పోస్తున్న టీజీ05ఖడీ 3493 గాల ట్యాంకర్ ను వెనక నుంచి అతి వేగంగా వచ్చిన గూడ్స్ లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ తీవ్రంగా గాయపడగా, చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కంటైనర్ డ్రైవర్ నిద్రమత్తులో అతివేగంగా నడిపి ట్యాంకర్ ను ఢీకొన్నాడని స్థానికులు చెబుతున్నారు. ఈ మేరకు ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# మత్తు పదార్థాల పట్ల వచ్చే నష్టాలపై విద్యార్థులకు అవగాహన

**కౌడిపల్లి మేజర్ న్యూస్:**




మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు కౌడిపల్లి మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ఆశ్రమ పాఠశాలలో సోమవారం రోజున మత్తు పదార్థాల వినియోగంతో వచ్చే నష్టాలపై ఆరు మరియు ఏడవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైకియాట్రిస్ట్ దుర్గ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసై ఎంతోమంది విద్యార్థులు వారి జీవితాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగంపై వచ్చే నష్టాలు విద్యార్థులకు వివరంగా తెలిపారు. కార్యక్రమంలో సురేష్ హెచ్ డబ్ల్యు ఓ జయరాజు మరియు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు ఉన్నారు.

# పుట్టి రాజును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**రామయంపేట, మేజర్ న్యూస్**

జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ నేత పుట్టి రాజు మాతృమూర్తి సావిత్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా..మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సోమవారం బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా విచారం వ్యక్తం చేస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు. సావిత్రమ్మ కుమారులైన కాంగ్రెస్ నాయకులు అక్షయ్, రాజు లకు ధైర్యం చెప్పడం జరిగింది. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, పోచమ్మల గణేష్, కౌన్సిలర్ రంజిత్, మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి . ఝాన్సీ లింగాపూర్ సర్పంచ్ మానేగళ్ళ రామకృష్ణయ్య పర్సనల్ సెక్రటరీ ,రాజాకిషన్ లు పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధులుగా లైన్స్ క్లబ్ సన్మానం

**అందోల్ మేజర్ న్యూస్ :**

జోగిపేట లయన్స్ క్లబ్ సభ్యులు ఇటీవల ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావడం పట్ల ఆదివారం రాత్రి స్థానిక లయన్స్ భవన్ లో వారిని ఘనంగా సత్కరించారు. అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ గా ఎస్. కృష్ణారెడ్డి, కౌన్సిలర్లుగా పట్లూరి శివ శేఖర్, తోట్ల రామకృష్ణ, పట్లోళ్ల రేఖ ప్రవీణ్, పల్లె మంజుల శ్రీకాంత్, రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్, అక్సాని పల్లి సర్పంచ్ మధుమతి హరి నారాయణ వర్మ లు ఇటీవల జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపొందడంతో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్. రవీందర్ గౌడ్, డిస్టిక్ పిఆర్ఓ డాక్టర్ కే. అనంత రెడ్డి, సీనియర్ క్లబ్ సభ్యులు ఎస్. జగన్ మోహన్ రెడ్డి లు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. రవి శేఖర్ రెడ్డి, జీ. సంతోష్, కోశాధికారి ఎం. మల్లేశం, క్లబ్ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్. రవీందర్ గౌడ్ మాట్లాడుతూ లయన్స్ సభ్యులు రాబోవు రోజుల్లో అందోలు నియోజకవర్గం నుంచి శాసనసభ్యులుగా పోటీ చేసి గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోవు రోజుల్లో రిజర్వేషన్లు మారనున్న సందర్భంగా సభ్యులు ఇప్పటినుంచే తమ పనుల్లో నిమగ్నం కావాలని ఆయన సూచించారు. ప్రజల్లో లయన్స్ క్లబ్లో సభ్యులకు మంచి పేరు ఉందని ఆయన అన్నారు.

